
సాక్షి
అనంతపురం
శనివారం। 4। మే। 2024



**చీనీ టన్ను రూ.32 వేలు**

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.32 వేలు పలికాయి.



**ఉరవకొండ సిగలో జలసిరులు**

ఉరవకొండ నియోజకవర్గంలో జల సిరులు సవ్వడి చేస్తున్నాయి. రైతులు విస్తృతంగా పంటలు సాగు చేస్తున్నారు. 10లో

గరిష్టం/కనిష్టం
46.1°/26.4°

అత్యధిక ఉష్ణోగ్రతలతో శుక్రవారం కూడా జిల్లా అట్టుడికుంది. గాలిలో తేమశాతం మధ్యాహ్నం 18 నుంచి 25 శాతం రికార్డు కాగా వడగాల్పులు గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో వీచాయి.

# నేడు జననేత జగన్ రాక



- ఉదయం 11 గంటలకు హిందూపురం సభకు హాజరు
- ఘన స్వాగతం పలికేందుకు ప్రజలు 'సిద్ధం'
- ఎన్నికల నేపథ్యంలో దిశానిర్దేశం చేయనున్న సీఎం

సాక్షి, పుట్టపర్తి

సంక్షేమ పథకాల ప్రదాత, 'నవరత్నాలు'తో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జననేత, కనీ వినీ ఎరుగని రీతిలో సంక్షేమాభివృద్ధి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మరోసారి జిల్లాకు వస్తున్నారు. శనివారం హిందూపురం అంబేడ్కర్ సర్కిల్‌లో నిర్వహించ నున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు అభిమా నులు, నాయకులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సా హంగా ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల సీఎం జగన్ 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో ధర్మవరం, కదిరి నియోజకవర్గాల్లో పర్యటించారు. తాజాగా ఎన్నికల ప్రచారంలో భాగంగానే హిందూపురం వస్తున్నారు.

**భారీ ఏర్పాట్లు..**

సీఎం బహిరంగ సభ కోసం వైఎస్సార్ సీపీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ, సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్ తలశిల రఘురాం, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బుక్కపట్నం నవీన్‌నిశ్చల్, వైఎ స్సార్ సీపీ హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి దీపి కతో పాటు జిల్లా నాయకులు అంబేడ్కర్ సర్కిల్ వద్ద బహిరంగ సభ ఏర్పాట్లు, ఎంజీఎం కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీ లించారు. అనంతరం నవీన్ నిశ్చల్ మాట్లాడు తూ.. హిందూపురం పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు, నేతలు, ప్రజలు తరలివచ్చి.. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



హిందూపురం అంబేడ్కర్ సర్కిల్‌లో భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

**ఎన్నికలపై సీఎం దిశా నిర్దేశం..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం వస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఉదయం 11 గంటలకు అంబేడ్కర్ సర్కిల్‌లో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఉద్దేశించి వైఎస్ జగన్ ప్రసంగించనున్నారు. గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించడంతో పాటు తాజా మేనిఫెస్టోపై కూడా మాట్లాడనున్నారు. ఎన్నికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. అలాగే హిందూపురం ఎంపీ అభ్యర్థి జోలదరాశి శాంతమ్మ, హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి టీఎన్ దీపికకు మద్దతు తెలపాలని ప్రజలను కోరనున్నారు.

**రెండు వేల మందితో పోలీసు బందోబస్తు**

సీఎం పర్యటన నేపథ్యంలో సుమారు రెండు వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యం లో శుక్రవారం హిందూపురం ఎంజీఎం మైదానం లోని హెలిప్యాడ్ నుంచి అంబేడ్కర్ సర్కిల్‌లో నిర్వ హించే బహిరంగ సభ వరకు సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్‌ను నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి పోలీసు బలగాలు హిందూపురం చేరుకున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పోలీసు సిబ్బంది హిం దూపురం వచ్చారు. మరికొందరు పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయం వద్ద బందోబస్తులో ఉన్నారు. అనుమతి ఉన్న వీఐపీలను మాత్రమే లోపలికి అనుమతిస్తారు.

**సీఎం జగన్ షెడ్యూల్ ఇలా...**

- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఉదయం 9 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుంచి రోడ్డుమార్గం గుండా బయలుదేరి ఉదయం 9.20 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు.
- ఉదయం 9.25 గంటలకు విమానంలో బయలుదేరి ఉదయం 10.10 గంటలకు పుట్ట పర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరు కుంటారు.
- ఉదయం 10.20 గంటలకు పుట్టపర్తి విమానా శ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి.. 10.35 గంటలకు హిందూపురంలోని హెలి ప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- 10.45 గంటలకు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గం గుండా బయలుదేరి 10.55 గంటలకు హిందూపురంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సభాస్థలి వద్దకు చేరుకుం టారు.
- ఉదయం 11 గంటల నుంచి 11.45 గంటల వరకు సభలో పాల్గొంటారు
- అనంతరం 11.55 గంటలకు సభాస్థలి నుంచి హిందూపురంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- మధ్యాహ్నం 12.10 గంటలకు హెలికాప్టర్‌లో పలమనేరుకు బయలుదేరి వెళ్తారు.

## న్యూస్‌రీల్

### పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం



అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు వేసేందుకు వెళ్తున్న ఉద్యోగులు

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించనున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జిల్లావ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైంది. నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రక్రియ ఈనెల 6న ముగుస్తుంది.

- ఇక ప్రభుత్వేతర ఉద్యోగులు, డ్రైవర్లు, క్లీనర్లు, వీడియో గ్రాఫర్లు, తదితరులకు ఈ నెల 5 నుంచి 7 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. పోలింగ్ విధులు నిర్వర్తించనున్న పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఈనెల 6 నుంచి 8 వరకు, అత్యవసర సేవలందించే వారికి ఈనెల 8 నుంచి 10 వరకూ నిర్వహించ న్నారు. పోస్టల్ ఓటింగ్ కోసం జిల్లా స్థాయిలో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని శనివారం నుంచి ఈ నెల 6 వరకూ నిర్వహిస్తారు.

### విస్తృత తనిఖీలు చేపట్టండి

అనంతపురం అర్బన్: మద్యం అక్రమ రవాణా, నిల్వలపై విస్తృత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ పరిధిలోని లిక్కర్ షాపుల మ్యాపింగ్ చేపట్టి డెకాయ్ ఆపరేషన్లు విస్తృతంగా చేపట్టాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలిసి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, సెబ్, పోలీసు, లిక్కర్ డిపో, వైన్స్ అసోసియేషన్, పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొలాల మధ్య ఉండే ఫామ్ హౌస్‌లు, ధాబాలు తనిఖీ చేయా లన్నారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని కార్యాచరణకు దిగాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల న్నారు. మద్యం అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ డిపో నుంచి ఎన్ని గంటలకు షాపులకు మద్యం పంపిస్తున్నారనేది పరిశీలిం చాలన్నారు. లిక్కర్ వాహనాల వెనుకవైపున కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సమా వేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సెబ్ ఏఎస్పీ రామకృష్ణ, విజిలెన్స్ అసిస్టెంట్ కమిషనర్ బాలకృష్ణన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### 2,350 ఈవీఎంల ర్యాండమైజేషన్



అనంతపురం అర్బన్: అనంతపురం పార్లమెం టరీ నియోజకవర్గానికి సంబంధించి సప్లిమెం టరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ అన్నారు. శుక్ర వారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్‌తో కలిసి ఎన్నికల్లో పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీల ప్రతినిధుల సమ క్షంలో సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సప్లిమెం టరీ బ్యాలెట్ యూనిట్లకు సంబంధించి 2,350 బ్యాలెట్ యూనిట్లకు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. సమావేశంలో నోడల్ అధికారి నరసింహారావు పాల్గొన్నారు.

### అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలి

- సిబ్బందికి కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశం



జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎస్ఎస్‌టీ యూనిట్ తనిఖీ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, చిత్రంలో ఎస్పీ అమిత్ బర్దర్

అనంతపురం అర్బన్: జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో (డీసీసీసీ) పనిచేసే సిబ్బంది అను క్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిం చాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలిసి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్ యూనిట్ నుంచి జిల్లాలో చెక్‌పోస్టుల వద్ద లైవ్ స్ట్రీమింగ్‌ను వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివరా లను రిజిస్టర్‌లో పక్కాగా నమోదు చేయాలని చెప్పారు. వెబ్‌కాస్టింగ్‌ను ఎప్పటికప్పుడు పరిశీ లిస్తూ ఉండాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద లైవ్ స్ట్రీమింగ్, ఎఫ్ఎస్‌టీ వాహనాల లైవ్ స్ట్రీమింగ్, జీపీఎస్ ద్వారా వాహనాల కదలికలను నిరం తరం పర్యవేక్షించాలన్నారు. రాత్రి సమయం లో లైవ్ స్ట్రీమింగ్ బాగా జరుగుతోందా...? ఏవైనా సమస్యలు ఉన్నాయా..? అంటూ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, నోడల్ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఎస్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

### జగన్ పాటకే భయపడ్డారు!


- హిందూపురంలో టీడీపీకి ఓటమి భయం
- వైఎస్ జగన్ పాటలు పెట్టారంటూ పచ్చ నేతల గొడవ
- వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడి.. ముగ్గురికి గాయాలు

హిందూపురం అర్బన్: ప్రజాభిమానం మెండుగా ఉన్న వైఎస్ జగన్ పేరు చెబితేనే టీడీపీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. 'భళి రా.. భళి భళి రా..భళి రా..పులివెందు లలో పుట్టింది పులి రా' అంటూ జనం వైఎస్సార్ సీపీ జెండా పట్టుకుని ఆనందంతో నృత్యాలు చేస్తుంటే టీడీపీ నాయకులు చూసి తట్టుకోలేక ఘర్షణకు దిగుతున్నారు. ఈక్రమం లోనే ముద్దిరెడ్డిపల్లికి చెందిన టీడీపీ నేతలు హద్దులు దాటి ప్రవర్తించారు. గురువారం బాలకృష్ణ సతీమణి వసుంధర ముద్దిరెడ్డి పల్లిలో రోడ్ షో నిర్వహించారు. అదే సమ యంలో అక్కడే వైఎస్సార్ సీపీ ప్రచార జీపు కూడా ఉంది. అందులో జగన్ పాటలు వినిపి స్తుండటంతో పచ్చమూకలు రెచ్చిపోయాయి. జగన్ పాటలు ఎందుకు పెట్టారంటూ దౌర్జన్యానికి దిగారు. స్థానికులు నచ్చ జెప్ప టంతో అప్పటికి వెనుతిరిగారు. అనంతరం పలువురు టీడీపీ నాయకులు అక్కడ గుమికూడటంతో.. వైఎస్సార్‌సీపీ నాయకులూ అక్కడికి చేరుకున్నారు. ఇంత చిన్న విషయా నికి రాద్ధాంతం అవసరం లేదని వైఎస్సార్ సీపీ నేతలు చెబుతుండగానే... టీడీపీ నాయకులు రెచ్చి పోయారు. వైఎస్సార్ సీపీ నాయకులు లోకేష్, నాగభూషణ్‌రెడ్డి, నవీన్, బాబు, అసీఫ్‌లపై దాడులకు తెగబడ్డారు. ఈ ఘట నలో లోకేష్‌తో పాటు బాబు, నవీన్‌లకు గాయాలు కాగా, వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. దీంతో టీడీపీ నేతలు కూడా దాడిలో తమకూ గాయాలయ్యాయని ఆస్ప త్రిలో చేరారు. ఆస్పత్రిలోనూ ఇరువర్గాల మధ్య గొడవ ప్రారంభం కాగా, పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి వేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ నేతలు దాడులకు తెగబడిన టీడీపీ నేతలపై వన్‌టౌన్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. వైఎస్సార్ సీపీ నేతలపై టీడీపీ నేతలూ ఫిర్యాదు చేశారు.

# కుచ్చుటోపీ చుట్టాలొచ్చారోచ్!

- పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నా హిందూపురాన్ని పట్టించుకోని బాలయ్య
- సినిమా షూటింగులతో బిజీ
- అప్పుడప్పుడూ కనిపిస్తూ వెంటనే మాయం
- ఎన్నికలు రావడంతో నేడు ఎంట్రీ
- ఆయన కుటుంబం మొత్తం ఇక్కడే మకాం
- ప్రజలపై లేని ప్రేమ ఒలకపోస్తూ మళ్లీ కుచ్చుటోపీ పెట్టే యత్నం
- నమ్మని జనం.. గుణపాఠం చెప్పేందుకు సిద్ధం!

ఉంటే సినిమా షూటింగులో.. అది లేదంటే హైదరాబాద్‌లో ఉంటారాయన. తనను నమ్మి గెలిపించిన ప్రజలు అప్పుడప్పుడూ ఆయనకు గుర్తొస్తుంటారు. అలా యాదికొచ్చినప్పుడల్లా ఈ ప్రాంతానికి చుట్టపుచూపుగా వస్తుంటారు. స్థానికుల అవస్థలు పట్టించుకోకుండా వెంటనే వెళ్లిపోతుంటారు. అయితే, నేడు ఎన్నికలు రావడంతో నియోజకవర్గంలో వాలిపోయారు. వెంటే కుటుంబ సభ్యులను తెచ్చుకున్నారు. ప్రచారం పేరుతో ప్రజల్లోకి వెళ్తున్న వారంతా లేని ప్రేమ ఒలకబోస్తున్నారు.




సాక్షి ప్రతినిధి, అనంతపురం: పదేళ్లుగా హిం దూపురం నియోజకవర్గానికి బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్నా ఎప్పుడూ పట్టుమని పదిరోజులు కూడా స్థానికంగా ఉన్న దాఖలాలు లేవు. ఓవైపు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు 'గడప గడపకూ' అంటూ నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తుంటే.. బాలయ్య మాత్రం నిత్యం షూటింగులతో బిజీగా ఉండేవారు. అయితే, నేడు ఎన్నికలు రావడంతో 'పురం'పై వాలిపోయారు. బాలకృష్ణతో పాటు ఆయన భార్య వసుంధర, కూతురు బ్రాహ్మణి ఇలా మొత్తం హిందూపురం చేరారు.

**పీఏలదే పెత్తనం**

బాలకృష్ణ లేకపోవడంతో ఆయన పీఏలే పెత్తనం చెలాయించేవారు. అధికారం మాటున యథేచ్ఛగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారు. తమ నాయకుడికే పట్టనప్పుడు తమకేం సంబంధం అన్నట్లు ప్రజలకు అంటీముట్టనట్లు వ్యవహరిం చేవారు. ఒక వైపు అప్పుడప్పుడు వచ్చి పోయే ఎమ్మెల్యే, మరో వైపు తమ వ్యాపకాల్లో మునిగితేలే ఆయన పీఏలు.. ఇలా ఎవరికి వారు బిజీబిజీగా ఉండే నేపథ్యంలో స్థానిక ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక విసిగి పోయారు.

**బావ బాటలో బామ్మర్ది..**

తన సొంత బావ చంద్రబాబు సీఎంగా ఉన్న 2014–19 మధ్య కాలంలో కూడా హిందూపురం నియోజకవర్గంలో అభివృద్ధికి ఒక్క పునాది రాయి కూడా బాలకృష్ణ వేయలేదు. కానీ, నేడు బావ కుటిల సూత్రాలు పాటించేందుకు సిద్ధమయ్యారు. 2014లో బాబు ముఖ్యమంత్రి అయ్యాక సంతలో పశువులను కొన్నట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేయ గా.. ఆయనను ఆదర్శంగా తీసుకున్న బాలయ్య నేడు ఎన్నికల నేపథ్యంలో ఇద్దరు కౌన్సిలర్లు, ఒక జెడ్పీటీసీ, ఒక ఎంపీటీసీని కొనుగోలు చేశారు. ఒక్కొక్కరికి ఒక్కోరేటు నిర్ణయించి తమ వైపు తిప్పుకున్నారు.

**వ్యతిరేకతను గ్రహించి ప్రలోభాలు..**

గత పదేళ్లు బాలకృష్ణ నిర్లక్ష్యపు తీరుతో విసి గిపోయిన స్థానికులు ఈ ఎన్నికల్లో మాత్రం తగిన గుణపాఠం చెప్పేందుకే సిద్ధమైనట్లు తెలి సింది. ఈ విషయాన్ని పసిగట్టిన బాలకృష్ణ ప్రలో భాలకు తెరలేపారు. అందులో భాగంగానే ఇప్ప టికే వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లను కొన్న ఆయన.. అంతటితో ఆగక ప్రజలకు చీరలు, డబ్బు పం చడం తదితర అనైతిక చర్యలకు పాల్పడుతు న్నట్లు సమాచారం.

**తామెందుకు ఎమ్మెల్యేలు కాకూడదు!**

బాలకృష్ణ వైఖరిపై అక్కడి ప్రజలే కాదు... టీడీపీ నాయకులు కూడా విసుగెత్తినట్లు తెలుస్తోంది. ఇప్ప టివరకూ నందమూరి కుటుంబాన్ని ఆదరించింది చాలు.. వారిని ఇలాగే గెలిపిస్తూ వెళితే తమకు అవ కాశం రాదు అన్న ఆలోచనలో పడినట్లు సమాచా రం. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ఓ టీడీపీ నేతతో పాటు ఆ పార్టీకే చెందిన మరో ముఖ్యనాయ కుడు కిందిస్థాయి కార్యకర్తల వద్ద ఈ విషయంపై చర్చించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. వారిని ఆదరిస్తున్నాం కదా అని అలుసైపోయాం, ఒక్కసారి ఓడిస్తే వాళ్లు వేరే నియోజకవర్గం చూసు కుంటారు అంటూ మాట్లాడుకున్నట్లు ఆ సమయం లో అక్కడ ఉన్న ఓ నాయకుడు తెలిపాడు.

# 'విశ్వ' వచ్చినప్పుడు ఉన్నారో అంతు చూస్తాం!

- 'కౌకుంట్ల'వాసులకు పెత్తందారుల బెదిరింపులు
- ఇంటికి తాళాలు వేసి వెళ్లిపొండంటూ హుకుం
- వచ్చేది తమ ప్రభుత్వమే.. మాట వినలేదో అంతే సంగతులంటూ హెచ్చరికలు
- రెండు రోజుల క్రితం ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి
- అప్రజాస్వామిక శక్తుల ఆగడాలపై ఈసీకి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ ఫిర్యాదు



ఉరవకొండ: ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వ హిస్తే అధికార పార్టీ అభ్యర్థి బలం ముందు దరిదాపుల్లో కూడా నిలవలేమని పెత్తందారులు గ్రహించేశారు. గత ఎన్నికల తరహాలోనే ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి పోలింగ్‌ను ఏకపక్షంగా నిర్వహించుకోవాలని బరితెగించేశారు. ఆ క్రమంలోనే గ్రామస్తులపై సంఘ విద్రోహ శక్తులను ఉసిగొల్పారు. దీంతో భయకంపితులైన ఆయా పల్లెల ప్రజలు రోజంతా ఊరు విడిచి పొలాల్లో బిక్కుబిక్కుమంటూ గడిపారు. వివరాలు.. ఉరవకొండ మండలంలోని కౌకుంట్ల పంచాయతీ పరిధిలో ఈ నెల 2న ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి ముందు రోజే ప్రకటించారు. అయితే, ఈ విషయం తెలుసుకున్న పెత్తందారులు కం గారెత్తిపోయారు. పంచాయతీలో 'విశ్వ' ప్రచారం చేస్తే తాము ఉనికి కోల్పోతామని గ్రహించి ఆందోళనకు గురయ్యారు. తాము పెంచి పోషించే సంఘ విద్రోహ శక్తులను రాత్రికి రాత్రే పంచాయతీ పరిధిలోని మైలా రంపల్లి, రాచేపల్లి, వై.రాంపురం, కౌకుంట్ల గ్రామాల్లోని ప్రతి ఇంటికీ పంపి ప్రజలను బెదిరింపు లకు గురి చేశారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లకపోతే అం తు చూస్తామంటూ హడలెత్తించారు. వచ్చేది తమ ప్రభుత్వమే.. మాట వినలేదో అంతే సంగతి అంటూ హల్‌చల్ చేశారు. దీంతో భయాందోళనకు గురైన ఆయా గ్రామాలవాసులు బతుకు జీవుడా అంటూ ఊర్లు విడిచి వెళ్లిపోయారు.

**ఎప్పుడూ ఇంతే..**

సామాన్యులు ఒక్కరూ ఓటు వేయకుండా ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేస్తూ కౌకుంట్ల పంచాయతీలో ఏకపక్షంగా ఓటింగ్ నిర్వహించుకోవడం పరిపాటిగా మారింది. ఆ పంచాయతీకి చెందిన పెత్తందార్ల సారథ్యంలో ఆగడాలు కొనసాగుతున్నాయి. అయితే, విశ్వేశ్వరరెడ్డి కొన్నేళ్లుగా పోరాటాలు సాగిస్తూ ఆయా పల్లెవాసుల్లో చైతన్యం తీసుకొచ్చారు. దీంతో చాలా మార్పు వచ్చింది. నిర్భయంగా ఓటు వేసేందుకు సిద్ధ మవుతున్నారు.ఇవన్నీ ఓర్వలేని పెత్తందార్లు పాత సం స్కృతికి తెరతీయడం గమనార్హం.

**ఈసీకి ఫిర్యాదు..**

కౌకుంట్ల పంచాయతీలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతున్న తీరుపై విశ్వేశ్వర రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెత్తందారుల ఆగడాలపై ఆధారసహితంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న టీడీపీపై రౌడీషీటర్లు,గూండాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బాబు కర్కశం.. ఇదే సాక్ష్యం!

చంద్రబాబు నిర్వాకంతో వలంటీర్ల సేవలు నిలిచిపోవడంతో పింఛన్‌దారులకు కష్టాలు మొదలయ్యాయి. ఈ నెలలో కూడా పింఛన్ డబ్బు కోసం పండుటాకులు పడరాని పాట్లు పడ్డారు. మండుటెండలో బ్యాంకుల వద్ద బారులు తీరారు. గంటల తరబడి నిల్చోలేక అల్లాడిపోయారు. శుక్రవారం జిల్లాలోని ఏ బ్యాంకు వద్ద చూసినా పింఛన్‌దారులే కనిపించారు. – అనంతపురం క్రైం





అనంతపురంలో ఓ బ్యాంకులో క్యూలో నిల్చోలేక కిందనే కూర్చుండిపోయిన పింఛన్‌దారులు, ఓ అవ్వ అవస్థ

## క్లుప్తంగా

### కుక్కకూ సిజేరియన్!

- గర్భాశయంలోనే చనిపోయిన పిల్లలు



కుక్కకు సిజేరియన్ చేసిన డాక్టర్ పద్మనాభం, డాక్టర్ సునీత తదితరులు

గార్లదిన్నె: శింగనమల పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ పద్మనాభం, వైద్య బృందం మరో అరుదైన శస్త్ర చికిత్సతో ఓ కుక్కకు ప్రాణం పోశారు. వివరాలు... గార్లదిన్నెకు చెందిన రైతు భాస్కరరెడ్డి ఓ వీధి కుక్కను చేరదీసి, దాని బాగోగులు చూసుకుంటున్నాడు. ఇటీవల గర్భం దాల్చిన ఆ కుక్క, నెలలు నిండి ఈనడానికి ఇబ్బంది పడుతుంటే వెంటనే గార్లదిన్నెలోని పశువైద్యశాలకు తీసుకెళ్లాడు. పరీక్షించిన పశువైద్యాధికారి రమేష్ వెంటనే అనంతపురానికి రెఫర్ చేసి, శింగనమల పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ పద్మనాభం సాయం తీసుకున్నారు. పరీక్షించిన ఆయన గర్భంలోనే కుక్క పిల్లలు చనిపోయినట్లుగా నిర్ధారించి సిజేరియన్ చేసి ఐదు పిల్లలను వెలికి తీశారు. ప్రస్తుతం తల్లి కుక్క కోలుకుంటోంది. సకాలంలో కుక్కకు సిజేరియన్ చేసి ప్రాణాలు కాపాడిన డాక్టర్ పద్మనాభం, డాక్టర్ రమేష్, సంచార పశువైద్యశాల డాక్టర్ సునీతకు రైతు భాస్కరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

### వెటర్నరీ అంబులెన్స్‌లలో డ్రైవర్ పోస్టుల భర్తీకి చర్యలు

అనంతపురం అగ్రికల్చర్: ఉమ్మడి జిల్లా పరిధిలో 1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ పైలెట్లు (డ్రైవర్లు)గా పనిచేయడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు ఆ విభాగం జిల్లా మేనేజర్ అనిల్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 36 సంవత్సరాల్లోపు వయస్సు, 10వ తరగతి ఉత్తీర్ణత, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు అర్హులు. అర్హత, ఆసక్తి కలిగిన వారు 91549 70180 నంబరులో సంప్రదించవచ్చు.

### కారు డ్రైవింగ్‌పై ఉచిత శిక్షణ

అనంతపురం: రూడ్‌సెట్ సంస్థలో యువకులకు కారు డ్రైవింగ్, బైక్ రిపేరీపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఆ సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20వ తేదీ నుంచి నెల రోజుల పాటు శిక్షణ ఉంటుంది. జిల్లాలో గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు అర్హులు. ఆసక్తి ఉన్న వారు ఆధార్, రేషన్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలి. శిక్షణా సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారు. పూర్తి వివరాలకు 83099 15577, 96188 76060లో సంప్రదించవచ్చు.

# ఉరవకొండలో కృష్ణమ్మ గలగలలు

- కృష్ణాజలాలతో నియోజకవర్గం సస్యశ్యామలం
- గతంలో ఎటు చూసినా బీడు భూములే
- నేడు పచ్చని పంటలతో కళకళ
- భారీగా పెరిగిన భూగర్భజలాలు
- సీఎం వైఎస్ జగన్ హామీతో 80 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- జీడిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులకూ పునరావాసం



నీటితో కళకళ లాడుతున్న జీడిపల్లి రిజర్వాయర్

ఉరవకొండ: నియోజకవర్గంలో జల సిరులు సవ్వడి చేస్తున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జిల్లా కరువును పాలదోలడానికి జలయజ్ఞంలో భాగంగా హంద్రీ–నీవాకు అంకుర్పారణ చేయగా ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయకట్టు అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఫలితంగా నియోజకవర్గంలో కృష్ణాజలాలు పరుగులుడితున్నాయి. ఒకవైపు కృష్ణ, మరోవైపు తుంగభద్ర నీటితో రైతులు విస్తృతంగా పంటలు సాగు చేస్తున్నారు.

**నియోజకవర్గ విశిష్టత..**

ఉరవకొండ నియోజకవర్గం అనంతపురం జిల్లా కేంద్రానికి వాయువ్యదిశలో 52 కిలోమీటర్ల దూరంలో ఉంది. 1808లో దత్త మండలాల్లో ఉరవకొండ ఒకటిగా ఉండేది. 1882లో అనంతపురం జిల్లాలో భాగమైంది. 1988 నుంచి గ్రామ పంచాయతీ బోర్డుగా ఎర్పడి స్థానిక స్వపరిపాలనకు శ్రీకారం చుట్టింది. 1985 మే 25న అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీరామారావు మాండలిక వ్యవస్థకు శ్రీకారం చుట్టడంతో కణేకల్లు సబ్‌డివిజన్ తాలుకాలోని కొన్ని గ్రామాలను కలిపి మండలంగా ఏర్పాటు చేశారు. ఉరవకొండ చుట్టూ కొండ ఉండటం వల్ల ఆకొండ పాము పడగ ఆకారంలో ఉండటం వల్ల ఉరగాద్రిగా పిలవబడే ఈ ప్రాంతం ఉరవకొండగా మారిపోయింది.

**నియోజకవర్గ స్వరూపం..**

ఉరవకొండ నియోజకవర్గం 1955లో ఏర్పడింది. 2009 నియోజకవర్గ పునర్విభజనలో నియోజకవర్గంలో ఉన్న కణేకల్లు, పామిడి, గుంతకల్లు మండలాల్లోని కొన్ని గ్రామాలు పూర్తిగా ఆయా మండలాల్లోకే వెళ్లాయి. కొత్తగా కూడేరు, బెళుగుప్ప మండలాలు నియోజకవర్గంలోకి చేరాయి. ఉరవకొండ నియోజకవర్గ కేంద్రానికి ఉత్తరాన వజ్రకరూరు మండలం, దక్షిణాన బెళుగుప్ప మండలం, తూర్పున కణేకల్లు, బొమ్మనహాళ్, పడమర కూడేరు మండలాలున్నాయి. ఉరవకొండకు కేవలం 17 కిలోమీటర్ల దూరం( విడపనకల్లు మండలం) దాటగానే కర్ణాటక సరిహద్దు ప్రాంతం ప్రారంభమవుతుంది. దీంతో పలు గ్రామాల్లో కన్నడ ప్రభావం అధికంగా ఉంది. పాఠశాలలో తెలుగు మాధ్యమం ఉన్నప్పటికీ వ్యవహారికంలో ఇప్పటికీ కన్నడ భాషను వాడుతున్నారు.

**రాజకీయ పోరు..**

రాజకీయ ఉద్దండులకు నిలయమైన ఉరవకొండ నియోజకవర్గ ప్రజలు ప్రతిసారి విలక్షణ తీర్పును వెలువరిస్తూ వస్తున్నారు. ఉరవకొండలో ఒక పార్టీ నుంచి అభ్యర్థి గెలిస్తే ఇంకొక పార్టీ అధికారం చేపట్టే సెంటిమెంట్ కొనసాగుతోంది. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి అత్యధికంగా ఆరుసార్లు టీడీపీ గెలుపొందగా, నాలుగు సార్లు కాంగ్రెస్, ఒకసారి ఇండిపెండెంట్, ఒకసారి వైఎస్సార్‌సీపీ విజయం సాధించాయి. 1962లో గుర్రం చిన్నవెంకన్న(ఇండిపెండెంట్) 1967లో గుర్రం చిన్నవెంకన్న(నేషనల్ కాంగ్రెస్) 1972లో బుక్కిట్ల బసప్ప(కాంగ్రెస్) 1978లో రాయల వేమన్న(కాంగ్రెస్) 1983లో వై.భీమిరెడ్డి(టీడీపీ), 1985లో గుర్రం నారాయణప్ప(టీడీపీ) 1989లో గోపినాథ్(కాంగ్రెస్) 1994లో పయ్యావులకేశవ్(టీడీపీ) 1999లో వై.శివరామిరెడ్డి(కాంగ్రెస్) 2004లో పయ్యావుల కేశవ్(టీడీపీ) 2009లో పయ్యావులకేశవ్(టీడీపీ) 2014లో వై.విశ్వేశ్వరరెడ్డి (వైఎస్సార్‌సీపీ) 2019లో పయ్యావుల కేశవ్ (టీడీపీ) గెలుపొందారు.

### ఉరవకొండ నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు..

| మొత్తం ఓటర్లు | పురుష ఓటర్లు | మహిళా ఓటర్లు | ఇతరులు |
|---|---|---|---|
| 2,15,481 | 1,07,342 | 1,08,113 | 26 |



### ఉరవకొండ బరిలో 11 మంది అభ్యర్థులు



వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ నియోజకవర్గ అసెంబ్లీ పరిధిలో 11 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఇందులో నలుగురు ఇండిపెండింట్ అభ్యర్థులు ఉన్నారు. బరిలో ఉన్న వారిలో వై.విశ్వేశ్వరరెడ్డి (వైఎస్సార్‌సీపీ), పయ్యావుల కేశవ్ (టీడీపీ), వై.మధుసూదన్‌రెడ్డి (కాంగ్రెస్), అంకే తిప్పేస్వామి (బీఎస్పీ), కురుబ చిన్నక్క (ఆలిండియా కిసాన్ జనతా పార్టీ), బెస్త పవన్‌కుమార్ (భారతీయ చైతన్య యువజన పార్టీ)తో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా మోహన్‌దాస్, బి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.దామోదర్‌రెడ్డి, విశ్వేశ్వరయ్యస్వామి ఉన్నారు.

### నియోజకవర్గ సమాచారం

| | |
|---|---|
| సచివాలయాలు: | 76 |
| రైతు భరోసా కేంద్రాలు: | 69 |
| వెటర్నరీ కేంద్రాలు: | 20 |
| వెటర్నరీ ఆసుపత్రులు: | 12 |
| విలేజ్ హెల్త్ క్లినిక్‌లు: | 20 |
| ఎంస్‌ఎంఈఓలు: | 38 |

### నియోజకవర్గ ప్రత్యేకతలు..

- ఉరవకొండ మండలంలో జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన పర్యాటక పుణ్యక్షేత్రం పెన్నహోబిళం ఉంది. ఇక్కడికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, పర్యాటకులు తరలివస్తుంటారు.
- కూడేరు మండలంలో పీఏబీఆర్(పెన్నఅహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) ఉంది. ఇది పర్యాటక ప్రాంతంతో పాటు జలవిద్యుత్ తయారీ కేంద్రంగా ఉంది.
- బెళుగుప్ప మండలం జీడిపల్లి రిజర్వాయర్ జిల్లాకు ఆయువు పట్టు లాంటింది. హంద్రీనీవా ద్వారా వచ్చే నీటిని జీడిపల్లి రిజర్వాయర్ నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తారు.
- ఉరవకొండ మండలం బూదగవిలో రాష్ట్రంలోనే రెండోదిగా ప్రసిద్ధిగాంచిన సూర్యదేవాలయం ఉంది.
- కూడేరులో ప్రసిద్ధిగాంచిన జోడులింగాల సంగమేశ్వర ఆలయం కొలువుదీరింది.

### ఉరవకొండ నియోజకవర్గంలో జూన్ 2019 నుంచి జూన్ 2023 వరకు వివిధ పథకాలతో లబ్ధి

| పథకం | లబ్ధిదారులు | లబ్ధి(రూ.కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ పెన్షన్ | 45,280 | 46.2 |
| జగనన్న అమ్మ ఒడి | 61,336 | 40.15 |
| వైఎస్సార్ చేయూత | 17,969 | 78.80 |
| వైఎస్సార్ ఆసరా | 3,813 | 83,31 |
| వైఎస్సార్ రైతుభరోసా | 52,972 | 268.52 |
| వైఎస్సార్ సున్నావడ్డీ | 19,287 | 7.52 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 888 | 14.20 |
| ఉచిత పంటల బీమా | 4,808 | 7 |
| జగనన్న విద్యాదీవెన | 5,490 | 32.43 |
| జగనన్న వసతిదీవెన | 5,880 | 19.38 |
| వైఎస్సార్ నేతన్ననేస్తం | 1224 | 12.67 |
| వైఎస్సార్ ఈబీసీ నేస్తం | 4,884 | 14.20 |
| వైఎస్సార్ బీమా | 735 | 766 |
| ఇన్‌పుట్‌సబ్సిడీ | 24,594 | 34.91 |
| వైఎస్సార్ వాహనమిత్ర | 2,100 | 97లక్షలు |
| ఇతర పథకాలు | | |
| జగనన్న చేదోడు | 1814 | 5.22కోట్లు |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 0,307 | 44.42కోట్లు |
| వైఎస్సార్ లా నేస్తం | 15 | 90 లక్షలు |
| కళ్యాణమస్తు, షాదీ తోఫా | 21 | 2.18 లక్షలు |
| అర్చకులు,ఇమాంలు, పాస్టర్లకు సాయం | 449 | 12.13 లక్షలు |
| నాన్ డీబీటీ పథకాల లబ్ధి | | |
| పథకం | లబ్ధిదారులు | లబ్ధి(రూ.కోట్లలో) |
| జగనన్న తోడు | 4,367 | 1.36 |
| వైఎస్సార్ సంపూర్ణపోషణ | 10,288 | 1.10 |
| జగనన్న విద్యాకానుక | 32,110 | 28.30 |

### జిల్లాలోనే అత్యధిక ఆయకట్టు..

హంద్రీ–నీవా సుజల స్రవంతి పథకం కింద ఉరవకొండ నియోజకవర్గానికి జిల్లాలోనే అత్యధికంగా 50 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండ పర్యటన సందర్భంగా ఆయకట్టు అభివృద్ధికి ఆమోదం తెలిపారు. హంద్రీనీవా 33వ ప్యాకేజీ కింద 20,600 ఎకరాలు, 34వ ప్యాకేజీ కింద 17,300 ఎకరాలు, 36(ఏ) ప్యాకేజీ కింద 65,600 ఎకరాలు మొత్తంగా 76,058 ఎకరాలకు సంబంధించి ఫీల్డ్ ఛానల్స్ నిర్మాణానికి 68.45 కోట్లు మంజురు చేశారు. దీంతో పాటు బెళుగుప్ప మండలం జీడిపల్లి రిజర్వాయర్ కింద ఉన్న జీడిపల్లి గ్రామాన్ని పునరావసం కల్పించడానికి నిధులు కూడా మంజూరు చేశారు. హంద్రీనీవా ద్వారా నియోజకవర్గంలో ఇప్పటికే 50 వేల ఎకరాల ఆయకట్టు సాగునీరు అందడంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



రాగులపాడు లిఫ్ట్ వద్ద జిల్లాలోకి చేరుతున్న కృష్ణాజలాలు



### అన్న చేతిలో తమ్ముడు హతం

గుంతకల్లు రూరల్: చిన్నపాటి విషయానికి చోటు చేసుకున్న గొడవలో చివరకు అన్న చేతిలో తమ్ముడు హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన మేరకు... గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన నాగిరెడ్డి, నారాయణమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పుట్టుకతోనే చెవుడు, మూగ కావడంతో పెద్ద కుమారుడు నారాయణరెడ్డికి తల్లిదండ్రులు వివాహం చేయలేకపోయారు. మరో కుమారుడు రామకృష్ణారెడ్డికి గుంతకల్లు మండలం సంగాల గ్రామానికి చెందిన శ్రీవాణితో వివాహమైంది. కుమార్తె బాలమ్మకు సొంతూరిలోనే పెద్దిరెడ్డి అనే వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. కొన్ని రోజులుగా అన్నదమ్ములిద్దరూ మద్యానికి బానిసలయ్యారు. భర్త రామకృష్ణారెడ్డి ప్రవర్తనతో విసుగు చెందిన శ్రీవాణి ఇటీవల అతడిని వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది. గురువారం నారాయణరెడ్డి, తన బావ పెద్దిరెడ్డితో కలసి ఇంట్లోనే మందు పార్టీ ఏర్పాటు చేసుకున్నాడు. కాసేపటి తర్వాత మద్యం మత్తులో ఇద్దరూ గొడవపడ్డారు. ఆ సమయంలో వండిన ఆహారాన్ని నారాయణరెడ్డి బయట పడేసి వెళ్లిపోయాడు. ఈ విషయాన్ని బామ్మర్ది రామకృష్ణారెడ్డితో చెప్పి పెద్దిరెడ్డి బాధపడ్డాడు. దీంతో రామకృష్ణారెడ్డి తన అన్నను మందలిస్తూ చేయి చేసుకున్నాడు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం మత్తులో ఇంటికి చేరుకున్న నారాయణరెడ్డి మంచంపై నిద్రిస్తున్న రామకృష్ణారెడ్డిపై కర్రతో విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న గుంతకల్లు రూరల్ ఎస్‌ఐ సురేష్ శుక్రవారం ఉదయం అక్కడకు చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

### రోడ్డు ప్రమాదంలో మెడికో దుర్మరణం

మల్కాపురం (విశాఖ జిల్లా): శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మెడికో మృతి చెందగా.. మరో ఇద్దరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. వివరాలు ఇలా.. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన షేక్‌జానీ(19), అనంతపురం ప్రాంతానికి చెందిన సత్యకుమార్, శ్రీకాకుళానికి చెందిన ప్రమోద్‌లు కొమ్మదిలోని గాయత్రి మెడికల్ కళాశాలలో మెడిసిన్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. ఈ ముగ్గురు ఒకే ద్విచక్రవాహనంపై యారాడ, గంగవరం బీచ్‌కు శుక్రవారం తెల్లవారుజామున బయలుదేరారు. మల్కాపురం పోలీసు స్టేషన్ రోడ్డు నుంచి సింధియా వైపు వెళుతుండగా షిప్‌యార్డ్ కమర్షియల్ కాంప్లెక్స్ సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో షేక్‌జానీ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సత్యకుమార్, ప్రమోద్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో డివైడర్ పనులు జరుగుతున్నాయి. తవ్విన వ్యర్థాలను తరలించేందుకు అక్కడ ట్రాక్టర్ వచ్చింది. ఇది గుర్తించలేని యువకులు ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని కేజీహెచ్‌లో చేర్పించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. విచారణ జరుపుతున్నామని మల్కాపురం ఇన్‌చార్జ్ సీఐ దాశరథి చెప్పారు.

### రెచ్చిపోయిన టీడీపీ అల్లరిమూక

యల్లనూరు: శింగనమల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణి ఎన్నికల ప్రచారంలో టీడీపీ అల్లరిమూక రెచ్చిపోయింది. దీంతో ప్రశాంతంగా ఉన్న యల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వివరాలు... శుక్రవారం ఉదయం గొడ్డుమర్రిలో శ్రావణి ఎన్నికల ప్రచార సమయంలో టీడీపీకి చెందిన అల్లరి మూకలు ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలకు సైలెన్సర్లు తీసేసి హల్‌చల్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ గిరిబాబు, సిబ్బంది అక్కడకు చేరుకుని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

### ఎన్నికల కమిటీ సభ్యుల నియామకం

అనంతపురం కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాకు చెందిన నాయకులను ఎన్నికల కమిటీ సభ్యులుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. నియమితులైన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మిద్దె కుళ్లాయప్ప(శింగనమల), రాష్ట్ర కార్యదర్శిగా గౌస్ బేగ్(అనంతపురం), విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరువీధుల లోకేష్‌కుమార్ (అనంతపురం), విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎద్దుల నవీన్‌కుమార్ రెడ్డి (ఉరవకొండ), అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా గుజ్జల పోతులయ్య (అనంతపురం), జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా లబ్బే రాఘవ (అనంతపురం), జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడిగా పల్లె వినోద్‌కుమార్‌రెడ్డి (తాడిపత్రి), అనంతపురం నగర కార్యదర్శిగా యు.లోక్‌నాథరెడ్డి, నగర కార్యదర్శిగా బి. రామమోహన్ రెడ్డి ఉన్నారు.

## వైఎస్సార్‌సీపీకే సంపూర్ణ మద్దతు

- రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి



మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

అనంతపురం: శ్రీబాగ్ ఒడంబడిక మేరకు రాయలసీమకు ప్రాధాన్యత కల్పించేలా కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటుకు కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి, అధికార వికేంద్రీకరణకు కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీకే తమ మద్దతు అని ఆయన ప్రకటించారు. అనంతపురంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నీటి ప్రాజెక్టుల అంశంలోనూ రాయలసీమకు సీఎం వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ప్రశంసించారు. సంక్షేమ పథకాల వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగు పడేలా చేశారన్నారు. దీంతో రాయలసీమ ప్రాంతంలో వలసలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. సచివాలయ, వలెంటీర్ల వ్యవస్థల ద్వారా పీడిత వర్గాల ప్రజలకు నేరుగా పథకాలు అందించేలా చర్యలు తీసుకోవడం చరిత్రాత్మకమన్నారు. రాష్ట్రంలో ప్రజలకు నేరుగా నగదు బదిలీ వ్యవస్థ (డీబీటీ) ద్వారా రూ.2.50 లక్షల కోట్ల పంపిణీ మరే రాష్ట్రంలోనూ లేదని ప్రశంసించారు. మన బడి–నాడు–నేడు కార్యక్రమం, ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం అమలు, అమ్మ ఒడి పథకం, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన, 17 మెడికల్ కళాశాలల నిర్మాణం వంటి విప్లవాత్మకమైన కార్యక్రమాల అమలుతో మిగతా రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా ఏపీని నిలబెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలకు మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, దీంతో ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకే రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. కార్యక్రమంలో ఫోర్స్ ప్రతినిధులు పుట్లూరు భాస్కరరెడ్డి, చుక్కలూరు రామానందరెడ్డి, ఆర్.సుధాకర్, కనకం నాగరాజు, వరుణ్, వి.గోపాల్ కృష్ణ, నూర్ మహమ్మద్, చాంద్‌బాషా, యక్కలూరు రంగనాయకులు, ఆర్.ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీవీప్యాట్‌లో గుర్తు తప్పగా చూపితే...





అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈవీఎంలో ఓటరు తాను వేసిన గుర్తుకే ఓటు పడిందా లేదా అని నిర్ధారించుకునేందుకు వీవీప్యాట్‌లో పేపర్ ప్రింట్ ద్వారా పరిశీలించుకోచ్చు. తాను ఓటు వేసిన గుర్తు ఒకటైతే వీవీప్యాట్‌లో మరో గుర్తుకు పడినట్లు తప్పు ప్రింట్ చూపిస్తే దానిని 'రాంగ్ ప్రింట్ ఆఫ్ వీవీప్యాట్ పేపర్ స్లిప్' అంటారు. ఇలాంటి సందర్భంలో ప్రిసైడింగ్ అధికారి రూల్ 49ఎంఏ ప్రకారం చర్యలు తీసుకోవాలి. అలాగే...

- తన వద్ద ఉన్న హ్యాండ్ బుక్‌లోని అనెక్షర్–15 ప్రకారం ఫిర్యాదు చేసిన ఓటరు వద్ద డిక్లరేషన్‌ను ప్రిసైడింగ్ అధికారి తీసుకోవాలి.
- పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో 17ఎ లో ఓటరు వివరాలు మరోసారి ఎంటర్ చేయాలి.
- కంట్రోల్ యూనిట్ నుంచి ఓటును విడుదల చేయాలి. ఏజెంట్ల సమక్షంలో ప్రిసైడింగ్ అధికారి వీవీప్యాట్‌లో వచ్చిన స్లిప్‌ను పరిశీలించాలి.
- ఓటరు ఫిర్యాదు నిజమని తేలితే... ప్రిసైడింగ్ అధికారి పోలింగ్‌ను ఆపేసి రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలి.
- ఓటరు ఫిర్యాదు తప్పని తేలితే 17ఎ లో ఆ ఓటరు రెండోసారి రాసిన వివరాలు రిమార్క్ కాలమ్‌లో ఓటరు చేసిన ఫిర్యాదు తప్పని రాయాలి.
- 17 సి అనగా పోలైన ఓట్ల వివరాలు తెలిపే ఫారం లోని మొదటి భాగంలో (పార్ట్–1) ఆ వివరాలు నమోదు చేయాలి.

**ఈవీఎంలు, వీవీప్యాట్‌లు పనిచేయకపోతే**

- పోలింగ్ సమయంలో ఈవీఎంలు, వీవీప్యాట్‌లు పనిచేయకపోతే.. వాటి స్థానంలో రిజర్వ్‌లోని వాటిని ఏర్పాటు చేయాలి.
- కొత్త ఈవీఎం, వీవీప్యాట్‌లో మళ్లీ మాక్‌పోల్ నిర్వహించి, డిక్లరేషన్ రాయాలి (సింగిల్ ఓటు).

**మార్క్‌డ్ ఓటరు వస్తే...**

- ప్రిసైడింగ్ అధికారి వద్ద ఓటరు జాబితాకు సంబంధించి వర్కింగ్ కాపీలు, మార్క్‌డ్ కాపీలు ఉంటాయి. అందులో ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ (ఏఎస్‌డీ)జాబితాలో ఉన్న ఓటర్లను మార్క్ చేసి ఉంటారు.
- మార్క్‌డ్ ఓటరు ఓటు వేయడానికి వస్తే ప్రిసైడింగ్ అధికారి ఆ ఓటరు తెచ్చిన గుర్తింపుతో జాబితాలోని వివరాలను సరిచూడాలి.
- నిజమైతే 17ఎ లో ఆ ఓటరు సంతకంతో పాటు వేలిముద్ర తీసుకుని ఓటు వేసేందుకు అనుమతించాలి.
- ఏఎస్‌డీ జాబితా నుంచి ఓటు వేసిన వారి వివరాలతో ఓ రికార్డు సిద్ధం చేయాలి.

### ఓటు బ్యాంక్ కోసం ఖురాన్ పేరు వాడతావా?


- గుమ్మనూరుపై బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల మండిపాటు




సమావేశంలో మాట్లాడుతున్న ఉదయ్‌కిరణ్

గుంతకల్లు: అధికారాన్ని ఆశిస్తూ పవిత్ర ఖురాన్ పేరును పదేపదే వాడడం వల్ల ముస్లిం మనోభావాలను టీడీపీ గుంతకల్లు అభ్యర్థి గుమ్మనూరు జయరాం దెబ్బతీశారని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల ఉదయ్‌కిరణ్ మండిపడ్డారు. ముస్లిం మైనార్టీ నాయకుడు వలీబాషాతో కలసి శుక్రవారం గుంతకల్లులోని తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురువారం టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ సమావేశంలో గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. పదేపదే ఖురాన్ మీద ప్రమాణం చేస్తానంటూ అనడాన్ని తప్పుబట్టారు. ఖురాన్ పేరును ఎక్కడి పడితే అక్కడ ప్రస్తావించడం, ఒట్టేసి ప్రమాణం చేయడం ఇస్లామ్‌కు వ్యతిరేకమని ముస్లిం మత పెద్దలే అంటున్నారన్నారు. కేవలం ఓటు బ్యాంక్ కోసం ముస్లింలను మభ్యపెట్టేలా వ్యవహరించిన గుమ్మనూరు జయరాంకు ఓటు ద్వారానే సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకుడు వలీబాషా పాల్గొన్నారు.

### టీడీపీ ప్రచారంలో ఉద్యోగులు



పరిటాల సునీత సమక్షంలో టీడీపీలోకి చేర్పిస్తున్న పరుశురాం



పరిటాల సునీత ప్రచారంలో పాల్గొన్న పోతులయ్య

రాప్తాడు రూరల్: ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాశమైంది. వివరాలు... అనంతపురం రూరల్ మండలం కొడిమి గ్రామానికి చెందిన బండి పోతులయ్య ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఎంఎన్‌ఓ (ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ)గా పని చేస్తున్నారు. అలాగే కామారుపల్లికి చెందిన పరుశురాం ఎంఎస్‌డబ్ల్యూ (మేల్ సోషల్ వర్కర్)గా పని చేస్తున్నారు. వీరిద్దరూ ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇటీవల పరుశురాం ఏకంగా పరిటాల సునీత ఇంటి వద్దకు కొందరిని పిలుచుకెళ్లి ఆయన ఆధ్వర్యంలో పార్టీలో చేర్పించారు. వీరి తీరు చర్చనీయాంశమైంది.

## క్లుప్తంగా

### చంద్రబాబు హామీలు నమ్మి మోసపోవద్దు



నెలగొండ ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**గుంతకల్లు రూరల్:** చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై.భీమలింగ సూచించారు. ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతును వైఎస్సార్‌సీపీకి ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు గుంతకల్లు మండలంలోని దోనిముక్కల, మల్లేనిపల్లి, పులగుట్టపల్లి, నెలగొండ, వెంకటాంపల్లి, చింతలాంపల్లి గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని, ఎంపీ గా శంకరనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు సంపత్, మద్దిలేటి, లాలెప్ప, పక్కీరప్ప, మల్లేనిపల్లి లాలెప్ప, జయరాం, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ నాయకుల ఆత్మీయ సమావేశం



అయ్యవారుపల్లిలో మాట్లాడుతున్న నాయకులు

**గుంతకల్లు రూరల్:** వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వరబాబు, సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వైవీఆర్ చిన్న అల్లుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నక్కా భీమలింగప్ప ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండలంలోని జీ.కొట్టాల, నెలగొండ, వెంకటాంపల్లి, గుర్రబ్బాడు, అయ్యవారుపల్లి గ్రామాల్లో వారు పర్యటించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిన, ఎంపీగా శంకరనారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

### వైఎస్సార్‌సీపీకే గిరిజనుల మద్దతు



జీపీఎస్ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్

**ఉరవకొండ:** సార్వత్రిక ఎన్నికల్లో గిరిజనులంతా ఏకమై వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్నామని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోమారు సీఎం చేసుకుంటామని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉరవకొండలో ప్రజా నాయకుడు వై.విశ్వేశ్వరరెడ్డి గెలుపునకు గిరిజనులంతా స్వచ్ఛందంగా గ్రామాల్లో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఉరవకొండలో విశ్వన్న విజయం కోసం ప్రచారం చేసి, భారీ మెజార్టీతో గెలుపొందేందుకు కృషి చేస్తామన్నారు.

### ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, మార్కెట్‌యార్డు చైర్ పర్సన్

**గుత్తి రూరల్:** మండలంలోని కొత్తపేట గ్రామంలో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, గుత్తి మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలయాదవ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్ కుమార్‌యాదవ్‌లు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమస్తాన్, వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, స్థానిక నాయకులు రాముయాదవ్, సుధాకర్, వెంకట్రాముడు, ప్రకాష్, సురేష్, అహ్మద్‌బాషా, నాయకులు బేడల వెంకట్రాముడు, వై.సుభాష్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, పుల్లారెడ్డి, నగేష్, ప్రసాద్, ఓబుళప్ప, కరిడికొండ సర్పంచ్ రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

### వలంటీర్ల రాజీనామా

**గుత్తి రూరల్:** మండలంలోని రజాపురం, గాజులపల్లికి చెందిన వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకర్‌నారాయణను భారీ మెజారిటీతో గెలిపించేందుకు రాజీనామా చేశామన్నారు. జగనన్నను మళ్లీ సీఎం చేయడమే తమ లక్ష్యమన్నారు.

# మోసానికి ప్రతిరూపం చంద్రబాబు

- ఎన్నికల్లో ప్రతి హామీనీ అమలుచేసిన ఘనత జగన్‌దే
- కొనకొండ్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, జెడ్పీచైర్‌పర్సన్ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా



కొనకొండ్లలో రోడ్‌షో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, పైలా, గిరిజమ్మ



కొనకొండ్లలో ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులకు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

**వజ్రకరూరు:** మోసానికి ప్రతిరూపం టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు అని, సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న ఆశతో అలవిగాని హామీలు గుప్పిస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వ్యక్తికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య , యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్ తదితరులు పిలుపునిచ్చారు. శుక్రవారం కొనకొండ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్డులో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసే దమ్ములేక చంద్రబాబు నాయుడు, కొన్ని పార్టీలను కలుపుకొని ప్రజల వద్దకు వస్తున్నారని, ఎన్నికల్లో గెలిచేందుకు సాధ్యం కాని హామీలను గుప్పిస్తూ, ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్నికలు దగ్గరపడినప్పుడు మాత్రమే ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ప్రజలు గుర్తుకువస్తారన్నారు. కరోనా సమయంలో హైదరాబాద్, విజయవాడలకు పరిమితమయ్యాడన్నారు. ఐదేళ్ల ప్రజలకు కనిపించని కేశవ్‌ను ఈ ఎన్నికల్లో సాగనంపాలన్నారు.

**నీటి సమస్య పరిష్కరిస్తాం**

కొనకొండ్లలో తాగునీటి సమస్య ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ గిరిజమ్మ తదితరులు అన్నారు. కార్యక్రమంలో బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీవీరన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వడ్డే మహేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెన్నోబుళేసు, రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, బీసీసెల్ కార్యదర్శులు వశికెర రమేష్, డిష్ సురేష్, ఎంపీపీ ర మావత్ దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, యువజన విభాగం కార్యదర్శి సందీప్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, సర్పంచులు మల్లెల జగదీష్, మోనాలిసా, సురేంద్ర, కమలమ్మ, శివాజీనాయక్, మాజీ సర్పంచు దాసరి గోవిందు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వడ్డే చంద్రా, గోరంట్ల రామ క్రిష్ణ, బాపనపల్లి కిష్టప్ప, హరి, రంగనాథ్‌యాదవ్, వడ్డే లింగరాజు, లక్ష్మీనారాయణ, సంజప్ప, చైతన్య కుమార్, బోయగోవిందు, కురుబ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఐదు గ్రామాల్లో విశ్వన్న ప్రచారం

**బెళుగుప్ప:** మండలంలోని జీడిపల్లి, వీరాంజనేయ కొట్టాల, కోనంపల్లి, హనిమరెడ్డిపల్లి, కాలువపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు మండల కన్వీనర్ మచ్చన్న, సర్పంచ్‌లు మారుతమ్మ, ఎండీ పెద్దన్నలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జీడిపల్లిలో, అనంతరం వీరాంజనేయకొట్టాల, కోనంపల్లి, హనిమరెడ్డిపల్లి, కాలువపల్లి గ్రామాల్లో ప్రచారం ఉంటుందన్నారు.

### తొలిరోజు 92 మంది పోస్టల్ ఓటింగ్

**గుంతకల్లు:** సార్వత్రిక ఎన్నికల్లో తొలిరోజు 92 మంది పోస్టల్ ఓటింగ్‌ను ఉపయోగించుకున్నట్లు నోడల్ ఆఫీసర్ వి.చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,267 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు పీఓ, ఏపీఓ, ఓపీఓలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకూ డ్రైవర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్లు, 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ పోలీసు సిబ్బందికి ఆర్వో కార్యాలయం ఏర్పాటు చేసిన కేంద్రంలో పోస్టల్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం



పామిడిలో సున్నీ జామియా మసీదు వద్ద జమాత్ సభ్యులను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

**పామిడి:** జనరంజక పాలన అందించిన జగన్‌ను మరోసారి సీఎం చేసుకోవాడానికి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని కండ్లపల్లి, సొరకాయలపేట, రామగిరి, ఎగువ, దిగువ తండా గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ప్రథకాలను అందించిన సీఎం జగన్ పాలన రామరాజ్యాన్ని తలపించిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ప్యాకేజీ దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌ను, వారికి జతకలిసిన బీజేపీ నాయకుల కల్లిబొల్లి మాటలను నమ్మొద్దన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా ఎం శంకర నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఎమ్మెల్సీ ఓటర్లను అభ్యర్థించారు. ఆనంతరం ఆయన స్థానిక సున్నీ జామియా మసీదులో ప్రార్థనల అనంతరం ముతువలీ బీ రుక్మాన్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు బీ ఆసిఫ్ ఆధ్వర్యంలో జమాత్ సభ్యులను కలిశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు మూలి నాగేశ్వర్‌రెడ్డి, కోటంక సుజాత, రామ్మోహన్‌రెడ్డి, పార్వతి, బద్రినాయక్, గోపాల్‌నాయక్, ప్రసాద్, పుంజా నగేష్ యాదవ్, రామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నక్కా ఓబులేసు, ఫక్ర, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలోకి 80 కుటుంబాలు



ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వడ్డెర్లు

**గుంతకల్లుటౌన్:** పట్టణంలోని వడ్డెర కులానికి చెందిన 80 కుటుంబాలు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపాల్, ఏపీ రామచంద్ర, నారాయణ, బసిరెడ్డి, రాము, విజయ్, రామాంజి, నాగరాజు, రాముడు, ఆంజనేయులు, మస్తాన్ తదితరులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్, నాయకులు సుబ్బరాయుడు, మోహన్, దత్తురామాంజినేయులు, విష్ణువర్ధన్, వెంకటేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయం



ఉరవకొండ:13 వవార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న ప్రణయ్‌రెడ్డి



కూడేరు: యోగేష్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న యువనేత ప్రణయ్ రెడ్డి

**కూడేరు:** ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఈసారి ఓటమి తప్పదు..ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న వై. విశ్వేశ్వరరెడ్డిని ప్రజలు గెలిపిస్తారని యువనేత వై. ప్రణయ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కూడేరులో ఎన్నికల ప్రచారం చేశాడు. అనంతరం రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డిని, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణను ఆశీర్వదించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటలక్ష్మమ్మ, నారాయణ రెడ్డి, దేవ, సుబ్బమ్మ, సర్దార్ వలి, రామచంద్రారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, రామదుర్గం కిష్టప్ప, శంకర్‌రెడ్డి, రామాంజనేయులు, హరిజన సంగప్ప, శంకర నాయక్, ఎడమల శివరావు, కొండా, ఈశ్వరయ్య, శివ, కొర్రకోడు రాజశేఖర్, దేవేంద్ర, భాస్కర్ రెడ్డి, ఎర్రిస్వామి, ఓబుళపతి, సత్యనారాయణ, రంగారెడ్డి, హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

**టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక**

**కూడేరు:** మండల కేంద్రంలో యువనేత వై. ప్రణయ్ రెడ్డి సమక్షంలో టీడీపీ నాయకుడు యోగేష్‌తోపాటు పలువురు కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. రామదుర్గం క్రిష్టప్ప, విజయ భాస్కర్ రెడ్డి, శివ, శంకర్ నాయక్, జితేంద్ర పాల్గొన్నారు.

**విశ్వేశ్వరరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**

**ఉరవకొండ:** తనతండ్రి, ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే , ఉరవకొండ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని యువనేత వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 13, 14 వార్డుల్లో యువనేత ప్రణయ్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా వార్డుల్లో ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, వార్డు సభ్యురాలు గురికాల ఓబుళమ్మ, బీరేశివ, ఓబుళేసు, షేక్షావలి, కామూర్తి ఎర్రిస్వామి స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు రెండు సార్లు బటన్ నొక్కాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీ నాగభూషణం, ఎంసీ సత్యవతి, ఎంసీ కరిబసి, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, ప్రసాద్, అప్పు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ఉరవకొండ:** స్థానిక అరబిక్ హైస్కూల్‌వద్ద నివాసం ఉంటున్న బీబీ అనే మహిళ ఇటీవల గుండెపోటుతో మృతిచెందింది. ఆ కుటుంబం అనాథగా మిగిలింది. పార్టీ యువజన విభాగం రాయలసీమ జిల్లాల చైర్మన్ ప్రణయ్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు. ఈమెత్తాన్ని కోఆప్షన్ సభ్యులు పామిడి సలీం, పార్టీ మైనార్టీ విభాగం నాయకులు పామిడి తయ్యూబ్, పామిడి నిజాం, పామిడి యూనుస్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి నగదు అందించారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ విభాగం నేతలు తాజు, నూర్, మైనుద్దీన్, వడ్లసలీం, అన్వర్ తస్వీర్‌లు పాల్గొన్నారు.

### ఉద్యోగాలకు ఎంపిక

**గుత్తి:** గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం ఇండోర్‌కు చెందిన క్యాపిటల్ వయా మల్టీనేషనల్ కంపెనీ ప్రతినిధులు ఆన్‌లైన్‌లో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఫైనలియర్ బీటెక్, ఎంబీఏ చదువుతున్న నలుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ప్రారంభ వార్షిక వేతనం రూమూడు లక్షలు ఇస్తారని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తస్వీర్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ తదితరులు అభినందించారు.

### నెహ్రూకాలనీలో ప్రచారం



నెహ్రూకాలనీలో ప్రచారం చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ:** పట్టణంలోని 7వ వార్డు నెహ్రూకాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ప్రచారం చేశారు. విశ్వేశ్వరరెడ్డి సోదరుడు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, ఆయన సతీమణి మంజుల, కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేశారు. జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, జీకే సుబ్బలక్ష్మి, పట్టణ నాయకులు చిన్న భీమా, త్రిలోక్, పచ్చిరవి, గంధోడి మారేష, ఎంపీటీసీ కురుబ లక్ష్మిదేవి, కురుబ ప్రకాష్, చాకలి రాజేష్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, చేనేత విభాగం నాయకులు చెంగల మహేష్, నిమ్మల వెంకటరమణ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించండి



పామిడిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి ఎం. శంకరనారాయణ



పామిడిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువనేత వై భీమిరెడ్డి

**పామిడి:** వైఎస్ జగన్ సంక్షేమ పాలన మరోసారి కావాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎంపీ అభ్యర్థి ఎం.శంకరనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం పామిడిలో 5వవార్డులోని నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. అలాగే పామిడిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువనేత వై భీమిరెడ్డి స్థానిక 11,12 వార్డుల్లో ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై. వెంకట్రామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి ఎం శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌తోనే ముస్లింల అభ్యున్నతి



పోర్టర్స్‌లైన్ మసీదు బయట ముస్లిం పెద్దలను ఓటు అభ్యర్థిస్తున్న నైరుతిరెడ్డి



31వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ వీసీ భవాని

**గుంతకల్లుటౌన్:** రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అండగా నిలిచిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఎమ్మెల్యే కుమార్తెలు నైరుతిరెడ్డి, నిషితారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మసీదుల బయట ఆయా వార్డులకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి వారు ప్రచారం నిర్వహించారు. పోర్టర్స్‌లైన్ మసీదు వద్ద నైరుతిరెడ్డి, రైల్వే స్టేషన్‌రోడ్డు జామీయా మసీదు వద్ద నిషితారెడ్డి, నూరానీ మసీదు వద్ద సందీప్‌రెడ్డి, ఆయా వార్డుల్లోని మసీదుల వద్ద స్థానిక పార్టీ నేతలు ప్రచారం చేశారు. ముస్లిం మైనార్టీలకు అండగా నిలుస్తున్న వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా వైవీఆర్ గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే వైవీఆర్‌ను గెలిపించండి**

గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని కోరారు. శుక్రవారం పట్టణంలోని 31 వార్డు కౌన్సిలర్ బి.నగేష్ ఆధ్వర్యంలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు గురునాథ్,ఎర్రిస్వామి,మహేష్, శ్రీనివాసులు, అంథోని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే 29వ వార్డు కౌన్సిలర్ జేసీబీ చాంద్‌బాషా, 30వ వార్డు కౌన్సిలర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, ఎమ్మెల్యే కూతురు ఇంటింటికీ వెళ్ల ఎమ్మెల్యేగా వైవీఆర్, ఎంపీగా శంకరనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాకుబ్, నజీర్, రమేష్, సంచుల బాషా,షేక్షావలి, డిష్‌మాబు, డిష్‌ఖాజా, కరీమ్, మైనుద్దీన్, అక్రమ్, హరినాథ్, రామ్మోహన్,దాదా, నవ్య పాల్గొన్నారు.

# విడపనకల్లు, కూడేరులో టీడీపీకి ఎదురుదెబ్బ



విడపనకల్లులో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

**విడపనకల్లు:** విడపనకల్లులో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్సార్‌సీపీ నాయకులు దేశాయ్ చంద్రనాథ్, దేశాయ్ సోమనాథ్, యువ నాయకులు దేశాయ్, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న సమక్షంలో సిద్దార్థ, 50 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీ నుంచి బి.గాదిలింగ, బి.ఆదినారాయణ, బి.శ్రీనివాసులు,మోహన్, మద్దెగెరి వన్నూరుస్వామి, రామదాసు, శివ, బి.వన్నూరుస్వామి, రంగస్వామి, అంజి, నాగరాజు, చంద్ర, సోమశేఖర్, ఎర్రిస్వామి, మంజునాథ్, వన్నూరుస్వామితో పాటు మరో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కురుబ గిరిబాబు, రియాజ్, ఉలిగన్న, యువరాజు, నాగరాజు పాల్గొన్నారు.

**కూడేరు:** మండలంలోని ఎంఎంహళ్లిలో టీడీపీకి ఎదురు దెబ్బ తగిలింది. టీడీపీకి చెందిన 20 కుటుంబాలు శుక్రవారం కూడేరులో ఎంపీపీ నారాయణ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గుజ్జుల గంగన్న, రాజప్ప, శ్రీరాములు, సాకే నాగన్న, పెద్ద గంగన్న, మనోహర్, ఈడిగ పరమేష్, రమేష్, అంజి,సునీల్ కుమార్, అక్కులన్నతో పాటు మరికొందరు ఉన్నారు. పార్టీ మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, నేతలు కిష్టప్ప, ఆదినారాయణ, ఎర్రిస్వామి తదితరులు ఉన్నారు.

# వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించండి

**విడపనకల్లు:** మండలంలోని హావళిగిలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని ఎంపీపీ కరణం పుష్పావతి, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసన్న, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, దేశాయ్ చంద్రనాథ్, భీంరెడ్డి, సర్పంచు గీతమ్మ, ఎంపీటీసీలు కురుబ కళావతి, రాజమ్మ, రఘురాం, ఆంజనేయులు, వడ్డే మడకశిర, నరేంద్రరెడ్డి, రాజశేఖర్ శుక్రవారం ప్రచారం చేశారు.

- గడేకల్లులో ఎంపీపీ కరణం పుష్పావతి, ఎంపీటీసీ ఓబుళేసు, సర్పంచు తాసి సుశీల, నాయకులు హంపయ్య, ఎర్రెన్న, మాజీ ఎంపీటీసీ ప్రసాదు, ఉమాశంకర్, శివారెడ్డి, సునీల్ రెడ్డి, ధనుంజయ, భీమన్న, తిక్కన్న, హేమంత్, విశ్వనాథ్, అశోక్‌రెడ్డి, తిరుమలేస్, మాధవరెడ్డి, కృష్ణ, మనోహర్, హనుమంతు, భీమేష్, సురేష్‌యాదవ్ ప్రచారం చేశారు.
- పాల్తూరు బీసీ కాలనీలో వైస్ ఎంపీపీ బోయ ఓబుశేసు, దాసరి వెంకటేశులు, శివగౌడు, డిష్ వెంకటేశులు, సిద్దప్పగౌడు,రహమత్ హుస్సేన్, నాగరాజు, సిద్దరామయ్య, నల్ల సుంకన్న, రాము,బసన్నగౌడు ప్రచారం చేశారు.
- డొనేకల్లు, కడదరబెంచిలో కురుబ రమేష్,గోపాల్, లేపాక్షి, వీరభద్రి, కురుబ దేవారాజు, సర్పంచు ధనలక్ష్మి, లాయర్ శీనా, సోమశేఖర్‌రెడ్డి ప్రచారం చేశారు. హంచన హాల్, పాలికి, కరకముక్కల, చీకలగురికి, ఉండబండలో దేశాయ్ సిద్దార్థ, బీసీ సెల్ నాయకులు కురుబ గిరిబాబు, రాజశేఖర్, మంగలి హనుమంతు, ఎస్సీసెల్ మండల నాయకులు యువరాజు, ఉలిగన్న, సచివాలయ కన్వీనర్ నాగరాజు ప్రచారం చేశారు.

**బెళుగుప్ప:** మండలంలోని యలగలవంక, యలగలవంక తండాలో విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు, సర్పంచులు నాగవేణి, శోబాభాయి, నాయకులు బాబునాయక్, లేపాక్షి, మారుతి, తిమ్మరాజు, తిప్పారెడ్డి, సంతోష్‌రెడ్డి, రామమూర్తి, దేవదాసునాయక్, రమేష్‌నాయక్, వేణుగోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం



పామిడిలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార దృశ్యం



గుత్తి ఆర్‌ఎస్‌లోని మసీదు వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

**గుత్తి:** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 25 వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్మన్లు బిందె వరలక్ష్మీ, పద్మలత, గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాస రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, జిల్లా నాయకుడు రాజ్‌కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, గురు ప్రసాద్‌యాదవ్, రంగ ప్రసాద్ రాయల్, జిల్లా ఉపాధ్యక్షులు సీవీ రంగారెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, జిల్లా క్రిష్టియన్ మైనార్టీ రాష్ట్ర అసిస్టెంట్ సెక్రెటరీ శామ్యూల్, ముస్లిమ్ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జీఎం బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మసీదుల వద్ద ముస్లింలను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

**పామిడి:** పామిడిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. శుక్రవారం పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, ముస్లీం మైనార్టీ బ్రదర్స్ బీ రుక్మాన్, ఆసిఫ్ ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్ళి ముమ్మర ప్రచారం చేట్టారు. ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, నాయకులు ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, దత్తు, చీమల నగేష్, జీ రాజశేఖర్ రావు, శివారెడ్డి, గౌస్, ఖాజామొద్దీన్, బీకే రహీమ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.